క్లుప్తంగా

ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు

కర్నూలు(సెంట్రల్): పాణ్యం నియోజకవర్గ పోలింగ్‌ను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు ఆర్వో/జేసీ నారపురెడ్డి మౌర్య తెలిపారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ సదుపాయం కల్పించినట్లు చెప్పారు. శుక్రవారం కలెక్టరేట్‌లో పాణ్యం నియోజకవర్గ సెక్టార్, ఇతర పోలింగ్ అధికారులతోపాటు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. నియోజకవర్గంలో 64 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, వీటిలో అదనపు భద్రతతోపాటు మైక్రో అబ్జర్వర్లు, వీడియోగ్రఫీ తీయించనున్నట్లు చెప్పారు. శనివారం సాయంత్రం 6 గంటలకు రాజకీయపార్టీలు ప్రచారాన్ని పరిసమాప్తం చేయాలని సూచించారు. శనివారం సాయంత్రం 6 నుంచి సోమవారం సాయంత్రం 7 గంటల వరకు మద్యం దుకాణాలను మూయాలన్నారు. శనివారం నుంచి నియోజకవర్గంలో ఉండే ఇతరులు బయటికి వెళ్లిపోవాలన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించండి



మద్దూరులో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

పాణ్యం: ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్‌ఐ అశోక్ కోరారు. శుక్రవారం పాణ్యం మండలంలోని మద్దూరు, కొత్తూరు, గగ్గటూరు, అనుపూరు గ్రామాల్లో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవడానికి రాజకీయ పార్టీ నాయకులు సహకరించాలని కోరారు. పోలింగ్ బూత్‌ల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. గుంపులుగా ఉండరాదన్నారు. ఓటర్లకు మద్యం, నగదు వంటి తాయిలాలు పంపిణీ చేస్తే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. గొడవలకు దిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ముమ్మరంగా ప్రచారం



కొమరోలులో ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు

ఓర్వకల్లు: మండలంలోని కొమరోలు, ఓర్వకల్లు, హుసేనాపురం, ఉప్పలపాడు, ఉయ్యాలవాడ, లొద్దిపల్లె, శకునాల, కన్నమడకల, సోమయాజులపల్లె, మీదివేముల, నన్నూరు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు విస్తృతంగా ప్రచారం చేశారు. ప్రతి గడపకు వెళ్లి వైఎస్ జగన్ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈవీఎం నమూనా ద్వారా ఫ్యాన్ గుర్తుపై ఎలా ఓటెయ్యాలని అవగాహన కల్పించారు. నన్నూరులో ఎంపీపీ తిప్పన్న, పార్టీ మండల అధ్యక్షుడు చెన్నారెడ్డి, సర్పంచ్ బ్రహ్మయ్య, ఓర్వకల్లులో జెడ్పీటీసీ సభ్యుడు రంగనాథ్‌గౌడు, సర్పంచ్ నాగేశ్వరమ్మ, ఎంపీటీసీ సభ్యులు షాకీరున్నీషా, కొమరోలు నాగశేషులు, హుసేనాపురంలో సింగిల్ విండో చైర్మన్ నాగతిరుపాలు ప్రచారం చేశారు.

మంచి చేసిన ప్రభుత్వానికి మద్దతివ్వండి



బిలకలగూడూరు గ్రామంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

గడివేముల: అన్ని వర్గాలకు మంచి చేసిన ప్రభుత్వానికి ఎన్నికల్లో ఓటు వేసి మద్దతు తెలపాలని సింగిల్‌విండో చైర్మన్ పోగుల చంద్రశేఖరరెడ్డి కోరారు. మండల పరిధిలోని బిలకలగూడూరులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు పోచా బ్రహ్మానందరెడ్డి, కాటసాని రాంభూపాల్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. గనిలో ఎంపీపీ నాగమద్దమ్మ, ఉపసర్పంచ్ శివానందరెడ్డి, కరిమద్దెల గ్రామంలో పుల్లయ్య, డాలుస్వామి, పెసరవాయిలోఎల్లారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి ప్రచారం చేశారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

కర్నూలు(అగ్రికల్చర్): నగరంలో విద్యుత్ లైన్‌ల మెయిన్‌టెనెన్స్ పనుల కారణంగా శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని డీఈ వెంకటేశ్వర్లు తెలిపారు. మారుతీనగర్, సీ.క్యాంప్, గణేష్‌నగర్, రెవెన్యూ కాలనీ, 4వ తరగతి ఉద్యోగుల కాలనీ, సాయి వైభవ్‌నగర్, చెక్‌పోస్ట్ ఏరియా, శేషాద్రినగర్, బృందావన్ నగర్, మారుతీనగర్, మారుతీ మెగాసిటీ, పోస్టల్ కాలనీ, ధనలక్ష్మీనగర్, కమలానగర్, టెలికామ్‌నగర్, గఫార్‌నగర్, ప్రశాంతి నగర్, ఫుడ్ కార్పొరేషన్ ఏరియా, కిసాన్‌నగర్, శ్రీనగర్ కాలనీ, లెక్చరర్స్ కాలనీ, మాధవనగర్, సీ అండ్ బీక్యాంపులు, గాయత్రీ ఎస్టేటు, లక్ష్మీనగర్ ఏరియాలకు అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు.

మార్పు చూసి ఓటు వేయండి

- వైఎస్సార్‌సీపీ పాలనలో ఆస్పత్రులు, స్కూళ్ల రూపురేఖలు మారాయి
- పథకాలతో ప్రజల జీవితాలకు ఆర్థిక భరోసా లభించింది
- టీడీపీని నమ్మితే మళ్లీ కష్టాలే
- కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్, కోట్ల హర్ష



గూడూరు రోడ్‌షోలో జనసందోహం

కర్నూలు (సిటీ): ఒకవైపు సంక్షేమ పథకాలు, మరో వైపు అభివృద్ధి చేస్తూ ఏపీ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని, టీడీపీ హయాంలో చంద్రబాబు నాయుడు పాలనను చూసి ఓట్లు అడిగే దమ్ము టీడీపీ నాయకులకు ఉందా? అని వైఎస్సార్ సీపీ కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్, కుడా మాజీ చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం కర్నూలు రూరల్ మండల పరిధిలోని బసాపురం, తొలిశాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఐదేళ్ల అధికారంలో ఉన్నా అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. ఆ పార్టీ నాయకులు ప్రజలకు ఏం మేలు చేశారో చెప్పి ఓట్లు వేయమని అడగలేరని, వైఎస్ జగన్ తన పాలనలో మేలు జరిగి ఉంటేనే ఓటు వేయాలని అడుగుతున్న దమ్మున్న నాయకుడు అని పేర్కొన్నారు. జాబు రావాలంటే బాబు రావాలని ఊదరగొట్టి యువతను మోసం చేశారని.. అయితే వైఎస్సార్‌సీపీ పాలనలో సచివాలయాలు ఏర్పాటు చేసి లక్షల ఉద్యోగాలు ఇచ్చారని తెలిపారు. అర్హతే ప్రమాణికంగా పథకాలను అందజేశారని చెప్పారు. ఈ రోజు ఏ గ్రామానికి వెళ్లినా సచివాలయం దర్శనమిస్తోందని.. అందులో ప్రజలకు సేవలందించేందుకు 10 మంది ఉద్యోగులు, రైతు భరోసా కేంద్రం, విలేజ్ క్లినిక్ ఉన్నాయని తెలిపారు. టీడీపీ పాలనలో దుస్థితికి చేరుకున్న పాఠశాలలు నేడు కార్పొరేట్‌కు ధీటుగా సుందరగా కనిపిస్తున్నాయన్నారు. పేద విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం బోధన, డిజిటల్ విద్య అందుతున్నాయన్నారు. జగనన్న సిద్ధం, మేమంతా సిద్ధం సభలు, ప్రచారానికి వస్తున్న ఆదరణను చూసి టీడీపీ నేతల్లో ఓటమి భయం పట్టుకుందని తెలిపారు. ఆ భయంతోనే చంద్రబాబు నాయుడు సహనం కోల్పోయి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు రాజకీయ జీవితంలో ఇచ్చిన హామీలను అమలు చేసిన చరిత్ర లేదన్నారు. జగనన్న ఇస్తున్న పథకాలతో శ్రీలంక అవుతుందని చెప్పిన చంద్రబాబు నాయుడు మరి ఇప్పుడు తాను ఇస్తున్న హామీలతో ఏం అవుతుందో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను ఎంపీగా బీవై రామయ్యను గెలిపించాలని కోరారు. మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు వాసు, నాయకులు మద్దిలేటి, నడిపి మద్దిలేటి, చిన్న మద్దిలేటి, వెంకట్రాముడు, కేశన్న, రామాంజనేయులు, సుంకన్న, కె.ఈశ్వరయ్య, కె.హనుమంత రాజు, శ్రీనివాసులు, శివన్న, మధుసూదన్, కురువ మధు, స్వామి, అయ్యస్వామి, దస్తగిరి, తిరుమలేష్, సంజన్న తదితరులు పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బీవై రామయ్య, సతీష్, కోట్ల హర్ష



గూడూరు: అశేష సంఖ్యలో తరలివచ్చిన పార్టీ నాయకులు, మద్దతుదారులు



మహిళలతో మాట్లాడుతున్న సతీష్

→ గూడూరు రోడ్‌షోకు విశేష స్పందన

గూడూరు: ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బీవై రామయ్య, ఆదిమూలపు సతీష్, కుడా మాజీ చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాష్‌రెడ్డి గూడూరులో శుక్రవారం నిర్వహించిన రోడ్‌షోకు ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానికులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని సంఘీభావం తెలిపారు.

→ నీతి..అవినీతికి మధ్య జరుగుతున్న యుద్ధం

పాత బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సభలో బీవై రామయ్య మాట్లాడుతూ.. ఈ ఎన్నికలు నీతి–అవినీతి, ధర్మం–అధర్మానికి జరిగే యుద్ధం అని తెలిపారు. అవినీతిపరుడైన చంద్రబాబును ఘోరంగా ఓడించాని పిలుపునిచ్చారు. పేదలకు మంచి జరగకుండా అడుగడుగునా కోర్టులకు వెళ్లి మోకాలు అడ్డుపెడుతున్న చంద్రబాబుకు ఈ ఎన్నికల్లో గట్టి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. మహిళలకు అందాల్సిన వైఎస్సార్ ఆసరా, చేయూత డబ్బులు అందకుండా చంద్రబాబు అడ్డుకున్నాడని విమర్శించారు. వృద్ధులకు ఇంటి వద్దే పింఛన్లు రాకుండా వలంటీర్లను దూరం చేశారని మండిపడ్డారు. 35 మంది వృద్ధుల చావుకు కారణమయ్యాడని విమర్శించారు. ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ.. తాను వైద్యుడినని.. సేవ చేయాలనే ఉద్దేశంతో ప్రజల ముందుకు వచ్చానని.. తనను ఆశీర్వదించాలని కోరారు. ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని తెలిపారు. కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుంటే పేదలకు మంచి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జులుపాల వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్‌లు పీఎన్ అస్లామ్, బోయ లక్ష్మన్న, జెడ్పీటీసీ సభ్యుడు మౌలాలి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు ఎల్.వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు దస్తగిరి, కలామ్, బజారి, కుమార్, విజయ్, టీచర్ కిషోర్, నంద కిషోర్, నాయకులు పీఎస్ షఫీ, సత్యాలు, పత్తి రంగడు, క్రాంతి గౌడ్, మూలగేరి మద్దిలేటి, గిడ్డయ్య, జె.అబేలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా

గడివేముల: సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు ఎస్‌ఐ బీటీ వెంకటసుబ్బయ్య తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని ఫ్యాక్షన్ గ్రామమైన పెసరవాయిలో పోలీసు కవాతు నిర్వహించారు. గ్రామంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు సహకరించాలని కోరారు. అలాగే పోలింగ్ స్టేషన్లకు సమీపంలో ఉన్న ఇళ్లకు నోటీసులు అందించారు. ఎస్‌ఐ మాట్లాడుతూ.. ప్రజలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రలోభాలు, భయభ్రాంతులకు లోను కాకుండా ఉండేందుకు పోలీసులు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ప్రజలు ఎలాంటి అపోహలకు గురికావద్దని, తప్పక ఓటు వేయాలని కోరారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటించాలన్నారు. గ్రామాల్లో అల్లర్లు, గొడవలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో కొత్తవారు ఉంటే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. పోలింగ్ రోజున ఇళ్ల వద్ద కుటుంబ సభ్యులు తప్ప కొత్తవారు ఉంటే చర్యలు తప్పవన్నారు.



మంచాలకట్ట పోలింగ్‌స్టేషన్ సమీపంలోని ఇంటి యజమానికి నోటీసులు అందిస్తున్న ఎస్‌ఐ

నేడు మహిళా సమ్మాన్ సేవింగ్స్‌పై స్పెషల్ డ్రైవ్

కర్నూలు (న్యూటౌన్): తపాలాశాఖ కర్నూలు డివిజన్ కార్యాలయంలో మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికెట్ పథకం పొందేందుకు శనివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు పోస్టల్ సూపరింటెండెంట్ జి.జనార్దన్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా మహిళల కోసం సమ్మాన్ సేవింగ్ సర్టిఫికెట్ పథకంలో భాగంగా రెండేళ్ల కాల వ్యవధిలో రూ.2 లక్షలు డిపాజిట్ చేస్తే 7.5 శాతం వడ్డీతో చెల్లిస్తామని తెలిపారు. మహిళల కోసం కర్నూలు హెడ్ పోస్టాఫీసులో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని, ఈ పథకంలో మహిళలు భాగస్వాములై తపాలాశాఖ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గ్రామాల్లో హోరెత్తిన వైఎస్సార్‌సీపీ ప్రచారం



సి.బెళగల్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



బ్రాహ్మణదొడ్డిలో సర్పంచ్ దస్తగిరి ప్రచారం

సి.బెళగల్: పోలింగ్‌కు సమయం దగ్గర పడడంతో మండల పరిధిలోని గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నేతలు గురువారం ప్రచారాన్ని హోరెత్తించారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. పోలకల్ గ్రామంలో ఎంపీపీ బొంతల మునెప్ప, సంగాల, బ్రాహ్మణదొడ్డి, సి.బెళగల్, ఇనగండ్ల, కొత్తకోట, కె.సింగవరం గ్రామాల్లో పాసర్పంచ్‌లు హనుమంతు, దస్తగిరి, పాండురంగన్న, ఇమ్మానియేల్, శ్రీనివాసులు, రవీంద్రరెడ్డి ప్రచారం చేశారు. అలాగే ఎంపీటీసీ సభ్యులు శోభారాణి, నడిపి సోమన్న, భాగ్యమ్మ, రంగమ్మ తదితరులు ప్రతి గడపకు వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆయా ప్రచార కార్యక్రమాల్లో పార్టీ నాయకులు మహానంది, మద్దిలేటి, వెంకటేష్, గోపాల్, హరున్, నరసింహుడు, పులిరాజు, ప్రభాకర్‌రెడ్డి, ఎస్ఎంబాషా, రాజశేఖర్ రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, రామాంజనేయులు, రాముడు, రాజు, గోవర్ధన్‌రెడ్డి, బాలరాజు, చిన్నకొండయ్య, సోమప్ప, రఘురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గూడూరు రూరల్: మండల పరిధిలోని చనుగొండ్లలో వైఎస్సార్‌సీపీ నాయకులు విజయప్రతాప్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి, రమణారెడ్డి, రామచంద్ర, మాధవస్వామి ఇంటింటి ప్రచారం చేశారు. అలాగే గుడిపాడులో కృష్ణారెడ్డి, రంగారెడ్డి, రామిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, దుబాయ్ శీను, ఎల్లప్ప, ముత్యాలస్వామిదేవి, హరి, సుగణ, విజయభాస్కర్, ప్రసాద్, ప్రకాష్, మాణిక్యరెడ్డి, సురేష్, జూలకల్‌లో దివాకర్‌రెడ్డి, రఘురెడ్డి ప్రతి గడపకు వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరారు.



గుడిపాడులో..



కొత్తకోటలో..



చింతమానుపల్లెలో..



చనుగొండ్లలో విజయప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో..



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

- బాబువి అవకాశవాద రాజకీయాలు
- ముస్లింలకు రిజర్వేషన్లు అవసరం
- ఎంపీ పోచా, ఎమ్మెల్యే కాటసాని
- కల్లూరు అర్బన్‌లో ఎన్నికల ప్రచారం

కల్లూరు: ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలే తమను గెలిపిస్తాయని నంద్యాల ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కల్లూరు అర్బన్ 32, 33, 35వ వార్డుల్లో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కల్లూరు చెన్నమ్మ సర్కిల్ నుంచి ముజఫర్‌నగర్ వరకు నిర్వహించిన ర్యాలీలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో గుర్రవయ్యలు, లంబాడీల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వారు మాట్లాడుతూ.. 2014 ఎన్నికల్లో టీడీపీ 600పైగా హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేసిందన్నారు. 2019 ఎన్నికల్లో ఆ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పి.. వైఎస్సార్ సీపీకి అధికారం కట్టబెట్టారన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను 99శాతం అమలు చేశామన్నారు. 2024 ఎన్నికల్లో మరోసారి మోసం చేసేందుకు చంద్రబాబు బీజేపీ, జనసేనతో కలిసి వస్తున్నాడని నమ్మి మోసపోవద్దన్నారు. రాష్ట్రంలో వెనుకబడిన ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు అవసరమన్నారు. వైఎస్ జగన్ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు తగిన ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో 32, 33, 35వ వార్డుల కార్పొరేటర్లు శ్రీనివాసులు, నరసింహులు, సాపురి మాధురి, శివ, జిలాన్ బాషా, యూనస్ పాల్గొన్నారు.

–అలాగే కల్లూరు అర్బన్ 28వ వార్డు లక్ష్మీపురంలో ఇంటింటికి తిరుగుతూ ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేయాలని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అభ్యర్థించారు. కార్పొరేటర్ నారాయణరెడ్డి, నాయకులు సత్యంరెడ్డి, సుబ్రహ్మణ్యం, మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.



కాటసానికి మద్దతుగా తరలివచ్చిన మహిళలు

జగనన్నతోనే సంక్షేమ పాలన

- పేదల మంచి కోరే వైఎస్సార్‌సీపీని గెలిపించుకుందాం
- లద్దగిరిలో వైఎస్సార్‌సీపీ ఇంటింటి ప్రచారం



లద్దగిరిలో ప్రచారం చేస్తున్న స్టెల్లా సతీష్, కోట్ల హర్ష భార్య కోట్ల మంజులమ్మ



గోరంట్లలో వైఎస్సార్‌సీపీ నేతల ప్రచారం

కోడుమూరు రూరల్: జగనన్నతోనే సంక్షేమ పాలన సాధ్యమని.. ప్రజల మేలు కోరే ప్రభుత్వాన్ని గెలిపించాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్ భార్య స్టెల్లా, కుడా మాజీ చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి భార్య కోట్ల మంజుల అన్నారు. శుక్రవారం మండలంలోని లద్దగిరి గ్రామంలో పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ సచివాలయం, వలంటీర్ వ్యవస్థ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను గడప ముంగిటకు తెచ్చిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. పేదలు ఆర్థికాభివృద్ధి సాధించాలన్న ఉద్దేశంతో ప్రతి పథకాన్ని నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నారని తెలిపారు. మరింత మేలు జరగాలంటే వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బీవై.రామయ్య, ఆదిమూలపు సతీష్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ గాడి రూతమ్మ, ఉప సర్పంచ్ కోట్ల హరిత రుణ్‌రెడ్డి, నాయకులు లక్ష్మీకాంతరెడ్డి, బందె నవాజ్, గిడ్డమూర్తి, గోవిందు, మద్దయ్య, లక్ష్మన్న, నరసింహులు, నాగేంద్ర, రాముడు, దుబ్బన్న పాల్గొన్నారు.

ముమ్మరంగా వైఎస్సార్‌సీపీ నేతల ప్రచారం

కోడుమూరులో మాజీ ఉపసర్పంచ్ ప్రవీణ్ కుమార్, పార్టీ మండల కన్వీనర్ రమేష్‌నాయుడు, నాయకులు మల్లారెడ్డి, తేనేశ్వరరెడ్డి, శివరాముడు, రవిబాబు, మగ్బుల్‌బాషా, రాఘవేంద్ర, లింగమయ్య, గుంటెప్ప, విష్ణుదాసు, వీర, హనుమంతు, నాగేశ్వరరావు, బైస్‌దొడ్డి హనుమంతు, షేక్షావలి, కర్ణ, లింగమూర్తి, కర్రె శ్రీనివాసులు, కల్యాణ్, కట్టెల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అలాగే గోరంట్ల, పులకుర్తి, అమడగుంట్ల, వెంకటగిరి, కృష్ణాపురం, వర్కూరు, ప్యాలకుర్తి, కొత్తూరు గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం చేశారు.



కోడుమూరులో వైఎస్సార్‌సీపీ ప్రచారం



సకాలంలో వైద్య సేవలు అందించండి

ఓర్వకల్లు: సాధారణ వ్యాధులతో పాటు దీర్ఘకాలిక జబ్బులు, గర్భిణులు, బాలింతలు, బరువు తక్కువ ఉన్న పిల్లలను గుర్తించి సకాలంలో వైద్య సేవలు అందించాలని రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమ అధికారిణి హేమలత అన్నారు. శుక్రవారం ఓర్వకల్లు మండలం హుసేనాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఎస్.కొంతలపాడులో నిర్వహించిన ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆమె తనిఖీ చేశారు. రోగులకు అందజేస్తున్న వైద్య సేవలు, వైద్యుల పనితీరుపై ఆరా తీశారు. ఆరోగ్య సురక్ష క్యాంపులకు వచ్చే వారికి బీపీ, షుగర్, హిమోగ్లోబిన్, మూత్ర పరీక్షలతో పాటు, జ్వరం ఉన్న వారికి మలేరియా, డెంగీ వంటి 7 రకాల పరీక్షలను నిర్వహించాలని తెలిపారు. వైద్య పరీక్షల ఆధారంగా సేకరించిన వివరాలను మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని పేర్కొన్నారు. ఈ నెల 13వ తేదీ పోలింగ్ కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స కేంద్రాల్లో పారా మెడికల్ సిబ్బంది అత్యవసర మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. వైద్యులు అమర్నాథ్‌రెడ్డి, సత్యనారాయణ, పీహెచ్ఎన్ శిల్పాజ్యోతి, హెల్త్ సూపర్‌వైజర్ ప్రకాష్, ఉన్నారు.



వైద్య సిబ్బందికి సూచనలు చేస్తున్న హేమలత

మహానందిలో భక్తుల సందడి

మహానంది: మహానంది ఆలయంలో శుక్రవారం భక్తుల రద్దీ నెలకొంది. అక్షయ తృతీయను పురస్కరించుకుని, సెలవు రోజులు కావడంతో రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్రలకు చెందిన భక్తులు వేలాది సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు శ్రీ కామేశ్వరీ దేవి, శ్రీ మహానందీశ్వరస్వామి వార్లను దర్శించుకుని అభిషేకం పూజలు చేశారు.